• సచివాలయం 'మహాద్వారం' బంద్



సచివాలయంలో వాస్తుమార్పుల్లో భాగంగా మహాద్వారాన్ని ప్రభుత్వం పూర్తిగా మూసివేసింది. కింద నాలుగు అడుగుల మేర గోడ కట్టి, గ్రిల్స్ బిగించింది. కొత్తగా ఈశాన్యం వైపు ఏర్పాటు చేస్తున్న ద్వారంలో గేటు బిగింపు పనులు శుక్రవారం పూర్తయ్యాయి. పిల్లర్లు వేసి, వాటికి గేట్లను బిగిస్తున్నారు. మరో రెండు రోజుల్లో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ నేపథ్యంలో పోలీసులు, ఆర్ అండ్ బీ, ఇతర శాఖల అధికారుల పహారాలో పనులను వేగవంతం చేశారు. సచివాలయం ఎదురుగా తూర్పువైపు నిర్మిస్తున్న రోడ్డు పనులు తుది దశకు చేరాయి. తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట వాటర్ ఫౌంటెయిన్, లైటింగ్ ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## రాధాకిషన్‌రావు బెయిల్‌పై తీర్పు వాయిదా

### హైకోర్టులో ముగిసిన వాదనలు

హైదరాబాద్, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ): ఫోన్ల ట్యాపింగ్ కేసులో బెయిల్ కోసం మాజీ పోలీస్ అధికారి పీ రాధాకిషన్‌రావు దాఖలు చేసుకున్న పిటిషన్‌పై తీర్పు వాయిదా పడింది. ఈ పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టులో ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. దీంతో తీర్పును తర్వాత ప్రకటిస్తామని జస్టిస్ కే సుజన ప్రకటించారు.

## ప్రణీత్‌రావు బెయిల్ పిటిషన్

### పోలీసులకు హైకోర్టు నోటీసులు

హైదరాబాద్, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ): ఫోన్ల ట్యాపింగ్ కేసులో బెయిలు మంజూరు చేయాలని కోరుతూ మాజీ పోలీస్ అధికారి దుగ్యాల ప్రణీత్‌కుమార్ అలియాస్ ప్రణీత్‌రావు శుక్రవారం హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ కేసులో తనకు బెయిల్ రాకుండా అడ్డుకునేందుకే దర్యాప్తు సంస్థ హడావుడిగా చార్జిషీట్ దాఖలు చేసిందని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలంటూ పోలీసులకు నోటీసులు జారీచేసిన జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి.. తదుపరి విచారణను ఈనెల 23కు వాయిదా వేశారు.

# దడ పుట్టిస్తున్న పులులు

**ఉమ్మడి ఆదిలాబాద్‌లో వరుస దాడులు • ఆసిఫాబాద్ జిల్లా చీటిపల్లిలో ఆవుదూడపై దాడి**



హైదరాబాద్, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజల్లో పెద్ద పులులు దడ పుట్టిస్తున్నాయి. వరుస దాడులతో అటవీ ప్రాంతవాసులకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. తాజాగా శుక్రవారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టీ) మండలం చీటిపల్లిలో ఆవుదూడపై పులి దాడి చేసింది. సమాచారం తెలుసుకున్న అటవీ అధికారులు ఘటనా స్థలాన్ని సందర్శించి పులి ఆచూకీ కనుగొనేందుకు చర్యలు చేపట్టారు. కాగా, అటవీ, వన్యమృగాల సంరక్షణ, ప్రజల రక్షణ విషయంలో ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల అధికారుల మధ్య సమన్వయం కొరవడినట్టు ఆరోపణలున్నాయి. అప్రమత్తం కావాల్సిన అటవీ శాఖ ప్రేక్షక పాత్ర పోషిస్తున్నదని ప్రజలు మండిపడుతున్నారు. పులుల కదలికలను గుర్తించి, ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేస్తూ, వాటిని కవ్వాల్ అభయారణ్యంలోకి దారి మళ్లించటంపై శాస్త్రీయ ప్రమాణాలు పాటించే ప్రయత్నాలు చేయడం లేదని ఆదివాసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. కాగా, నవంబర్ 30న కాగజ్‌నగర్ మండలం గన్నారంలో మోర్లే లక్ష్మిని హతమార్చిన పెద్దపులి ఆ ప్రాంతంలోనే సంచరిస్తుందన్న ప్రచారం స్థానికుల్లో వణుకు పుట్టిస్తున్నది.

# పెండింగ్ కేసుంటే పాస్‌పోర్టు ఇవ్వరా?

• నిరాకరణ సరికాదు: హైకోర్టు

హైదరాబాద్, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ): ఖమ్మం జిల్లా కోర్టులో ఓ కేసు పెండింగ్‌లో ఉన్నదన్న కారణంతో హైదరాబాద్‌కు చెందిన ఎన్ పూర్ణచంద్రరెడ్డి అనే వ్యక్తికి పాస్‌పోర్టు జారీ చేయకుండా నిరాకరించడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. క్రిమినల్ కేసు పెండింగ్‌లో ఉన్నదన్న కారణంతో నిందితునికి పాస్‌పోర్టు మంజూరు లేదా రెన్యువల్‌ను నిరాకరించేందుకు వీల్లేదని గతంలో సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని జస్టిస్ మౌసమీ భట్టాచార్య గుర్తు చేశారు. కేసు విచారణకు సహకరిస్తానని, విచారణ పూర్తయ్యేదాకా కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లబోనని ఖమ్మం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేయాలని పిటిషనర్‌కు తెలిపారు. కోర్టు నుంచి తీసుకున్న సర్టిఫైడ్ అఫిడవిట్ కాపీని ఇతర పత్రాలతో జత చేసి పాస్‌పోర్టు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆ దరఖాస్తును పరిశీలించి పిటిషనర్‌కు పాస్‌పోర్ట్ జారీచేయాలని ఉత్తర్వులు జారీ చేశారు.


సోషల్ మీడియాలో ఆర్బీఐ ఉన్నతాధికారుల ద్వారా ఆర్థికసలహాలు ఇస్తున్నట్లు ప్రసారమవుతున్న నకిలీ వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిందిగా భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రజలని హెచ్చరించడమైనది.

రిజర్వ్ బ్యాంక్ కొన్ని పెట్టుబడి పథకాలను ప్రారంభించినట్లు లేదా మద్దతు ఇస్తున్నట్లు పేర్కొంటూ సోషల్ మీడియాలో ఆర్బీఐ గవర్నర్‌కు సంబంధించిన నకిలీ వీడియోలు ప్రసారం అవుతునట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దృష్టికి వచ్చింది. ఈ వీడియోలు సాంకేతిక సాధనాలను ఉపయోగించి ఇటువంటి పథకాలలో తమ డబ్బును పెట్టుబడి పెట్టమని ప్రజలకు సలహా ఇచ్చే ప్రయత్నాలు చేస్తున్నాయి.

భారతీయ రిజర్వ్ బ్యాంక్ యొక్క ఏ అధికారి కూడా అటువంటి కార్యకలాపాలలో పాల్గొనడం లేదా మద్దతు ఇవ్వడం లేదని మరియు ఈ వీడియోలు నకిలీవని స్పష్టం చేయడమైనది. రిజర్వ్ బ్యాంక్ ఇలాంటి ఆర్థిక పెట్టుబడి సలహాలు ఇవ్వదు.

అందువల్ల సోషల్ మీడియాలో ప్రసారం చేయబడిన ఇటువంటి నకిలీ (డీప్‌ఫేక్) వీడియోలతో ప్రభావితులయ్యి వాటి బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని ప్రజలని హెచ్చరించడమైనది.

ఆర్బీఐ వెబ్ సైట్‌ని సందర్శించేందుకు ఇక్కడ స్కాన్ చేయండి.

జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in



మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
ప్రవేశం ఉచితం
Present
AUTO SHOW
అన్ని ప్రముఖ కంపెనీల కార్లు, ద్విచక్ర వాహనముల ప్రదర్శన మరియు అమ్మకం
ప్రతి రోజూ బుకింగ్స్‌పై లక్కీడ్రా ద్వారా బహుమతులు*
VENUE :
OLD COLLECTOR GROUND
OPP: DIST. COURT BUILDING,
NIZAMABAD
ఉదయం 10.00 గంటలకు ప్రారంభోత్సవం
07 08 DECEMBER-2024
Digital Partner
TV Partner
* షరతులు వర్తిస్తాయి
Main Sponsor
Sunrise Kia
In Association with
LAKSHMI NISSAN
Green Honda
MARUTI SUZUKI ARENA VARUN MOTORS
PRAKASH HYUNDAI
NEXA MARUTI SUZUKI
TATA MOTORS Sree Venkateshwara Motors
MARUTI SUZUKI VARUN MOTORS COMMERCIAL
TRUE VALUE VARUN MOTORS
DEVI AUTOMOBILES ROYAL ENFIELD
VENKATESHWARA HERO
Sairam Honda Nizamabad HONDA
TVS LAXMI TVS
ATHER AARUSH AUTOMOTIVES PVT.LTD.
Chetak VIJAYA GANAPATHI
Union Bank of India
SBI
For Stall Booking Contact: Hyderabad: 9182777723 Nizamabad: 9182777590